విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 01, మే 2025

గాలి, వాన బీభత్సం

విశాలాంధ్ర-అవుకు : మండలంలో బుధవారం సాయంత్రం గాలి వాన బీభత్సానికి ఏళ్ల నాటి చెట్లు నేలకూలినాయి. కరెంటు స్తంభాలు కూడా నేలకు ఉండడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, తేరు వీధి, ప్రభుత్వ ఆసుపత్రి, మండపం వీధిలలో ఎల్లనాటి మహా వృక్షాలు నేలకొరిగాయి. అవుకు శివారు ప్రాంతమైన జమ్ములమ్మ ఆలయం వద్ద రోడ్డుకు అడ్డుగా చెట్టు నెలకొల్లంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. గాలి వాన బీభత్సానికి వరి రైతు విలవిలలాడాడు. చేతికొచ్చిన వరి పంట నేలకొరిగింది. విద్యుత్అధికారులు విద్యుత్మరమ్మతుల పనులు నిమగ్నమయ్యారు.

ట్రాక్టర్‌పై విరిగిపడ్డ భారీ వృక్షం

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలో బుధవారం వీచిన భీకర గాలులకు పెద్ద పెద్ద వృక్షాలు విరిగిపడిన సంఘటన హరినగరం గ్రామంలో చోటుచేసుకుంది. హరి నగరం గ్రామానికి చెందిన ఎర్రన్న తన ట్రాక్టర్ ఇంజన్‌ను తన ఇంటి ముందర ఉన్న ఖాళీ స్థలంలో పెట్టుకోవడంతో బుధవారం వీచిన భీకర గాలులకు అక్కడే ఉన్న పెద్ద వృక్షం విరిగిపడి ట్రాక్టర్ ఇంజన్‌పై పడటంతో పూర్తిగా దెబ్బతినడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు.

విశాలాంధ్ర - బనగానపల్లె : బుధవారం సాయంత్రం మండలంలోని పలు గ్రామాల్లో గాలి, వాన, ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీంతో మీరాపురం , సాధు కొట్టం గ్రామాల మధ్యన భారీ వృక్షం నేలకొరిగి రహదారిపై పడింది. దీంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. కోత దశలో ఉన్న వరి పంట నెలకొరిగింది. కలలో ఉన్న ఎండుమిర్చి, మొక్కజొన్న పంటలు తడిసిపోయి అపార నష్టం వాటిల్లింది.

కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - బనగానపల్లె : మే డేను కార్మిక దినోత్సవం పురస్కరించుకొని కార్మికులు నియోజవర్గ కేంద్రాల్లో, మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో పి.సుంకయ్య పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు, హాస్పిటల్, మున్సిపల్, వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో కార్మికులకు, స్కీం వర్కర్లైన ఆశ, అంగన్వాడీ మధ్యాహ్న భోజన పథకం, స్కూల్ ఆయా స్లిప్పర్స్, నంద్యాల జిల్లా కేంద్రంలో ఎస్పీవై రెడ్డి ఆగ్రో కెమికల్ ఫ్యాక్టరీ, జిల్లావ్యాప్తంగా ఉన్న విజయ పాల డైరీ లో పనిచేస్తున్న కార్మికులకు పని భద్రత కల్పించి తొలగించిన కార్మికులను ఉద్యోగంలోకి తీసుకొని

కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ బాలకృష్ణ, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, నంద్యాల రైతు సంఘం అధ్యక్షుడు సోమన్న, ఆటో యూనియన్ నాయకులు నాగాంజనేయులు, రమేష్, జిలాన్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ లేని పోలీస్ స్టేషన్

విశాలాంధ్ర - వెలుగోడు : ఆత్మకూర్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని వెలుగోడు పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్ స్పెక్టర్ లేక 40రోజులు కావస్తుంది. ఈ పోస్టును భర్తీ చేయడంలో ఉన్నతాధికారులు కూడా శ్రద్ధ వహించకపోవడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. రుద్రవరం పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న విష్ణు నారాయణ 2024 ఆగస్టు 16తేదీన వెలుగోడు పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయి బాధ్యతలు చేపట్టారు. విష్ణు నారాయణ బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఆయన పనితీరు పట్ల ఉన్నతాధికారులకు మింగుడు పడని విషయంగా మారింది. ఉన్నతాధికారులను సైతం లెక్కచేయడం లేదన్న ఆరోపణలు కూడా వినవచ్చాయి. ఈ నేపథ్యంలో 2025 మార్చి 22న విష్ణు నారాయణను ఆగమేఘాల మీద తిరుపతికి బదిలీ చేశారు. ఆరు నెలల కాలంలోనే ఎస్ఐ బదిలీ కావడం రాజకీయ చర్చకు కూడా దారితీసింది. ఎస్సై బదిలీ అయి 40రోజులు గడుస్తున్న నేటి వరకు వెలుగోడు పోలీస్ స్టేషన్ కు కొత్తగా ఎస్ఐని నియమించలేదు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో వెలుగోడు పోలీస్ స్టేషన్‌లోని పోలీసులతోపాటు ఏఎస్ఐలు విధుల నిర్వహణలో కసరత్తు చేస్తూ ఉన్నారు. ఫిర్యాదుదారులను ప్రతి విషయములో ఆత్మకూరు సిఐ దగ్గరికి వెళ్ళమని చెబుతుండడంతో ఫిర్యాదారులు ఇబ్బందులు పడుతున్నారు. వెలుగోడు పట్టణంలో వ్యాపారస్తులు రోడ్డు మీదకు రావడంతో మోటారు సైకిళ్ళు రోడ్డుమీద పెట్టడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయి. స్థానిక పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చేపట్టడంలో విఫలం చెందారు. వక్స్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మైనార్టీ జేఏసీ బుధవారం చేపట్టిన భారీ ర్యాలీకి భద్రత కొరకు ఆత్మకూరు నుంచి పోలీసులను పిలిపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మే నెల ఒకటి రెండవ తేదీలలో రోఖియాబి దర్గా ఉర్సు మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఉరుసు సందర్భంగా భద్రత విషయంలో ఎస్సై లేకపోవడం వల్ల ఇబ్బందులు కలిగే పరిస్థితి ఏర్పడుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. వెలుగోడు మండలానికి ఒక ప్రత్యేకత ఉంది. ఈ మండలంలోని వేల్పనూరు గ్రామము స్థానిక శాసన సభ్యుడు బుడ్డా రాజశేఖర్ రెడ్డి సొంత గ్రామము. ఎమ్మెల్యే సొంత మండలంలో ఇన్ని రోజులుగా ఎస్సై లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఎస్సై లేకపోవడంతో పోలి ప్రజలు పలు సమస్యల పరిస్కారం కొరకు పోలీస్ స్టేషన్ కువచ్చి చెప్పుకోవడానికి ఎస్. ఐ లేకపోవడం వల్ల సరైన న్యాయం జరగదనే ఉద్దేశం స్టేషన్ కు రావడం లేదు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని వెలుగోడు పోలీస్ స్టేషన్కు వెంటనే ఎస్సైని నియమించాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

శానిటేషన్ విఫలం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణంలో శానిటేషన్ ఘోరంగా విఫలమైందని మున్సిపల్ ఛైర్ పర్సన్ మాబున్నిసా పేర్కొన్నారు. నంద్యాల మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశాన్ని బుధవారం ఛైర్పర్సన్ మాబున్నిసా అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ నిరంజనరెడ్డి నిర్వహించారు. మొదటగా పహల్గాం మృతులకు సభ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అజెండాలోని 10అంశాలపై చర్చించి వాటిలో తొమ్మిది అంశాలకు ఆమోదం తెలిపారు. ఒక అంశంపై చర్చించి రద్దు చేశారు. కౌన్సిలర్ కృష్ణ మోహన్ మాట్లాడుతూ సాయిబాబానగర్ నుంచి నాగులకట్ట వరకు 40అడుగుల రోడ్డును 60 అడుగుల వెడల్పు చేయుటకు వ్యతిరేకించారు. దీనిపై ఛైర్ పర్సన్ మాబున్నిసా మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. నూనెపల్లె రైల్వేస్టేషన్ రోడ్డు వెడల్పు చేయాలని కౌన్సిలర్ కృష్ణ మోహన్ కోరారు. వైయస్ ఆర్ నగర్‌లో మున్సిపాల్టీకి కేటాయించిన రిజర్వు స్థలాలను కొందరు కబ్జా చేసి ప్లాట్లుగా విభజించి అమ్ముకుంటున్నారని కౌన్సిలర్ సావిత్రమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు నెలల క్రితం రోడ్డు వేస్తామని మంత్రి ఫరూక్‌చే టెంకాయ కొట్టి ఆదరబాదరగా కాలువలను, ఇంటి ముందు ఉన్న మెట్లను పగలకొట్టారని కానీ నాలుగు నెలల కావస్తున్నా ఇంత వరకు ఎలాంటి రోడ్డు వేయలేదని 8వవార్డు కౌన్సిలర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై డీఈ పవన్ కుమార్ మాట్లాడుతూ కాంట్రాక్టరుకు నోటీసులు ఇచ్చామని త్వరలో పనులు మొదలుపెడతారని తెలిపారు. 18,19 వార్డు సచివాలయాల యందు కుక్కల బెడద ఎక్కువగా ఉందని, అక్కడ శానిటేషన్ సంబంధిత చెత్త చెదారం వేయడం వల్ల కుక్కలు కాపురాలు చేస్తున్నాయని కౌన్సిలర్ సభా దృష్టికి తీసుకొచ్చారు. పట్టణంలో కోతులు,కుక్కల బెడద ఎక్కువగా ఉందని శానిటేషన్ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కౌన్సిలర్లు కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, ఎంఈ గురప్పయాదవ్, డీఈలు,టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహమూర్తి,రీజ్వాన,శానిటేషన్ సూపరైజర్ మురళీధర్,లక్ష్మినారాయణ,శివ ప్రసాద్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

అవుకు జలాశయాన్ని పరిశీలించిన ఎంపీ

విశాలాంధ్ర-అవుకు : అవుకు జలాశయాన్ని నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి డాక్టర్ బుధవారం పరిశీలించారు. ఇరిగేషన్ చెయ్యి జయప్రకాష్ రెడ్డిని అవుకు జలాశయం ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పాత మూడు తూములలో రెండు బ్లాక్ చేయగా ఒక తూము నుండి మీరు లీక్ అవుతుంది అని తెలిపారు. అవుకు జలాశయం సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ఆమె తెలిపారు.

మస్జీద్ స్థలాన్ని ఆక్రమించిన వారు వెంటనే ఖాళీ చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల గాంధీచౌక్ లో గల ఖురేష్ మస్జీద్ నందు మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మస్జీద్ కమిటీ అధ్యక్షుడు ఎస్‌బి ముస్తాక్ మాట్లాడుతూ కమిటి వారు 2010లో బషీర్‌కి 3సంవత్సరాలకు ఈ స్థలం లీజుకి ఇవ్వడం జరిగిందని, తను లీజుకు తీసుకున్న మూడు సంవత్సరాలు పూర్తవడమే కాకుండా ఇప్పటికీ 12సంవత్సరాలు అవుతుందన్నారు. ఇప్పటి వరకు బాడుగ కట్టకపోవడమే కాకుండా, స్థలాన్ని రెన్యువల్ చేయలేదని, కాళీ కూడా చేయటం లేదని ఆరోపించారు. ఈ రోజు ఉదయం సాక్షి పత్రికలో మేమే దౌర్జన్యం చేస్తున్నట్టుగా పత్రికలో వేయించడం చాలా హాస్యాస్పదమన్నారు. మనం ఆ స్థలాన్ని డెవలప్ చేసి ముస్లిం అభివృద్ధికి పాటుపడడానికి మేము ప్రయత్నిస్తున్నామన్నారు. ఆ స్థలము మా తాత వారు ఇచ్చినదే దాన్ని మేము ఏ విధంగా ఆక్యుపై చేస్తామనీ ప్రశ్నించారు. మేము లీగల్ ద్వారా వెళ్ళి స్థలం మాదే అని నిరూపించుకుంటామని మీడియా ముఖంగా తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు యూనుస్, కమిటీ సభ్యులు మునవర్, మునిర్, హాఫీజ్ ఈశాక్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు, మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని నగళ్ళపాడు గ్రామ సమీపంలోని క్రైస్తవ వృద్ధాశ్రమంలో బుధవారం పండ్లు, మజ్జిగ పంపిణీ చేసారు. అనాథ రక్షక్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ బడిగంచెల రఘురామ్ సహకారంతో అక్షయతృతీయ సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనాథ రక్షక్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు, కార్తీక్, తరుణ్, ప్రదీప్, కనగాని సురేంద్ర, పంగా సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : జిల్లా పంచాయతీ అధికారి షేక్ జమీఉల్లా పంచాయతీరాజ్ వ్యవస్థలో సుదీర్ఘకాలం క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. బుధవారం నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీలోని నేషనల్ పీజీ కళాశాలలోని సమావేశపు హాలులో ఏర్పాటుచేసిన జిల్లా పంచాయతీ అధికారి షేక్ జమీఉల్లా పదవీ విరమణ వీడ్కోలు సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థల్లో కొలువుతీరిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమని, పంచాయతీరాజ్ వ్యవస్థలో సుదీర్ఘకాలం క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి జిల్లా పంచాయతీ అధికారి షేక్ జమీవుల్లా పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. నంద్యాల జిల్లాలో జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి విస్తృత సేవలు అందించారన్నారు. ప్రధానంగా శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, ఉగాది ఉత్సవాలు, గత నాలుగు నెలలనుండి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో పాల్గొని పారిశుధ్య చర్యలు ముమ్మరం చేసి ముందుండి నడిపించారని తెలిపారు. జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి, డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి,డిఎల్డిఓ శివారెడ్డి తదితరులు జిల్లా పంచాయతీ అధికారి జమీఉల్లా చేసిన సేవలను కొనియాడారు.

పొదుపు మహిళలు రుణాలు సకాలంలో చెల్లించాలి

విశాలాంధ్ర - బనగానపల్లె : పొదుపు గ్రూపు సభ్యులకు ప్రభుత్వం రుణాలు మంజూరు చేసినట్లు ఏపీం అడ్డాకుల శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని ప్రతిభ గ్రామ సంఘం పరిధిలోని రెండు స్వయం సహాయక సంఘాల 20 మంది డ్వాక్రా మహిళలకు రూ.40లక్షల రుణం మంజూరైనట్లు తెలిపారు. పొదుపు మహిళలు వారి జీవనోపాధికి సక్రమంగా వినియోగించి, లోను సకాలంలో చెల్లించాలని కోరారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర - బనగానపల్లె : మండల పరిధిలోని నందవరం గ్రామంలో వేసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయ అభివృద్ధికి నంద్యాల జిల్లా కేంద్రానికి చెందిన గంగిశెట్టి వెంకటేశ్వర్లు కుమారుడు గంగిశెట్టి తిమ్మయ్య వారి కుటుంబ సభ్యులు రూ.35 వేలు విరాళం డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు బుధవారం అందజేశారు.

సబ్ జైలు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని సబ్ జైలును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి లీలా వెంకట శేషాద్రి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలులో ఉన్న ముద్దాయిలతో వారికి కావలసిన సౌకర్యాల గురించి ఆరా తీశారు. భోజన వసతి, వైద్య సదుపాయం అందుతుందా లేదా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. న్యాయవాది అందరికీ ఉన్నారా లేరా అని అడుగుతూ ఆర్థిక స్థోమత లేక న్యాయవాదిని నియమించుకోలేనివారికి న్యాయ సేవాధికార సంస్థల ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చన్నారు. ఏదైనా న్యాయపరమైన సమస్యలు ఉన్నట్లయితే జైల్లో ఉన్న న్యాయ సేవ కేంద్రం ద్వారా సహాయం పొందవచ్చన్నారు. ఆన్లైన్ నెంబర్ 15100 ద్వారా గాని తెలుపవచ్చు అన్నారు. సబ్ జైల్లో పరిమితికి మించి ముద్దాయిలు ఉన్నారని గుర్తించి జైలు సూపరిండెంట్‌కు తగిన సూచనలు ఇచ్చారు. సబ్ జైల్ సూపరిండెంట్ సెల్వంత్, ప్యానల్ న్యాయవాదులు లార్డ్ వర్డ్ వక్స్ మోసస్, షహీనా బేగం, మెడికల్ ఆఫీసర్ నాగ మస్తాన్ తదితరులు ఉన్నారు.

నీట మునిగి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : గొర్రెలను మేత కోసం తీసుకో వెళ్లి ప్రమాదవశాస్తూ కుందూ నదిలో నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం రేవనూరు గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. కోవెలకుంట్ల మండలం రేవనూరు గ్రామానికి చెందిన గంట గాల్ల బాలుడు కుమారుడు జయవర్ధన్ (22) ఎప్పటిలాగే గొర్రెలను మేతకు తీసుకెళ్ళాడు ఉప్పులూరు సమీపంలోని పంట పొలాల నుండి కుందూ నది అవతల గట్టుకు గొర్రెలను తీసుకెళ్లాడు. గొర్రెలతో పాటు జయవర్ధన్ నదిని దాటే ప్రయత్నం చేయగా నదిలో నీరు ఎక్కువగా ఉన్న చోట నీట మునిగి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జయవర్ధన్ బంధువులు పోలీసులకు సమాచారం అందించి నదిలో నుండి మృతదేహాన్ని బయటికి తీసి కోయిలకుంట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై రేవనూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం అనంతరం మృత దేహాన్ని మృతుని తల్లిదండ్రులకు అప్పగించారు.

మూడో తేదీన సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 3న ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మహబూబ్ ఖాన్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి మండలస్థాయి అధికారులు తమ ప్రగతి నివేదికలతో హాజరు కావాలన్నారు. ప్రగతి నివేదికలను సమావేశానికి 2,3 రోజుల ముందే కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఈ సమావేశానికి జడ్పిటిసి, సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీటీసీలు తదితరులు హాజరు కావాలన్నారు.

రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్‌ను కలిసిన నాయకులు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన హసన్ బాషాను విజయవాడ హజ్ కమిటీ కార్యాలయంలో బుధవారం ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా, ఆత్మకూరు వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ నిమ్మి కృష్ణ యాదవ్‌లు కలిసి సన్మానించారు.

వక్ఫ్ సవరణ బిల్లు రద్దు చేయాలి

విశాలాంధ్ర - వెలుగోడు : మైనార్టీలకు అన్యాయం జరిగే వక్ఫ్ సవరణ బిల్లు ను తీసుకొని వచ్చిన కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని మైనార్టీ సంఘాల జెఏసి కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మైనార్టీలు అరుగుల వద్ద మజీద్ నుంచి ర్యాలీగా బయలు దేరి మదీనా సెంటర్ చేరుకొని బుధవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రంను తహసీల్దార్ శ్రీనివాసులు గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ భారత దేశం విభిన్న మతాలు, కులాలు, భాషలు కలిగి అందరు ఒకే కుటుంబంగా ఉన్న పరిస్థితుల్లో బీజేపీ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల హక్కులను కాలరాసేందుకు వక్స్ సవరణ బిల్లును ప్రవేశపెట్టి తీవ్రంగా అన్యాయం చేసిందన్నారు. వక్స్ బోర్డ్‌లో ముస్లిమేతరులకు అవకాశం కల్పించడాన్ని తప్పుపట్టారు. ముస్లిం మైనార్టీలకు నష్టం జరుగుతుంటే ముస్లిం పెద్దలు నోరు మెదపకపోవడం బాధాకరమన్నారు. ఇటీవల కాశ్మీర్ లోని పైహల్గంలో జరిగిన ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి అధ్యక్షులు ఏ.రాజశేఖర్, జేఏసీ కన్వీనర్ మౌలానా జవాద్ అహ్మద్, అంజుమన్ కమిటి అధ్యక్షులు మోమిన్ రసూల్, కో-కన్వీనర్స్ ముల్లా షబ్బీర్ అహ్మద్, లాయర్ సిద్ధిఖ్ అహ్మద్, హిదాయత్ అలి ఖాన్, ఇలియాస్ ఖాన్, టైలర్ సయ్యద్, మొహమ్మద్ రఫీ,ఖాదర్ వలీతో పాటు పలు ముస్లిం మత పెద్దలు, నాయకులు, యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

కళారాధన ఉచిత శిక్షణా శిబిరం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : కళారాధన సాంస్కృతిక సంస్థ, నంద్యాల ఆధ్వర్యంలో గత 23 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత లలిత కళలు,క్రీడల వేసవి శిక్షణ శిబిరం ఈ సంవత్సరం మే ఒకటవ తేదీ నుండి మే 31వ తేదీ వరకు లి"కళా సాధన 20, 25" పేరిట నంద్యాల కే.ఎస్.ఎం.మున్సిపల్ స్కూల్ ఆవరణలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ రవికృష్ణ, క్యాంపు కోఆర్డినేటర్ పత్తి రంగనాథ్ లు శిక్షణ శిబిరంలో శిక్షణ ఇచ్చే కోచ్ లతో ఏర్పాట్లపై బుధవారం కళారాధన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షకులు క్రమశిక్షణతో బాలలకు కళలలో సాధన చేయించాలని, వారిలో లలిత కళల పట్ల ఆసక్తిని పెంపొందించి వారిలో ఉన్న సృజనాత్మక శక్తుల్ని గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. శిక్షణ శిబిరంలో శాస్త్రీయ నృత్యం, ఆధునిక నృత్యం, శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం, వాద్య సంగీతంలో గిటార్, కీబోర్డ్, మిమిక్రీ, వెంట్రిలాక్విజం, చిత్రలేఖనం, చక్కటి చేతివ్రాత, హస్తకళలు, సోప్ కార్వింగ్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, పద్య పఠనం, సంస్కృత శ్లోకాలు, కవితా గానం, కవితా రచన, చదరంగం,కరాటే, టైక్వాండో, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలలో 22 మంది కోచ్ లతో శిక్షణా శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మే 31వ తేదీన ముగింపు ఉత్సవంలో శిక్షణ పొందిన బాలబాలికల ప్రదర్శనలు రూపొందించాలని సూచించారు.

బ్లడ్ స్టోరేజ్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పరిశీలించారు. బుధవారం నంద్యాల పట్టణం కేసి కెనాల్ కాంపౌండ్‌లోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయంలో రక్త నిల్వ కేంద్ర ఏర్పాటు కోసం పునరుద్ధరించిన భవనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల జిల్లా కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రక్త నిల్వ కేంద్ర ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని, ఈ మేరకు పునరుద్ధరించిన భవనాన్ని కలెక్టర్ పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్‌ను త్వరలో ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సంబంధిత ఇంజనీర్, రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బందిని ఆదేశించారు. రక్త నిల్వ కేంద్రానికి అవసరమయ్యే నూతన పరికరాలను, రక్తం నిల్వ చేసే యంత్రాలను కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కమిటి వైస్ చైర్మన్ మారుతి కుమార్, కోశాధికారి నాగేశ్వరరావ్, కమిటి సభ్యులు ఉస్మాన్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2025-26 విద్యాసంవత్సరానికి మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన వివరాల మేరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ప్రవేశానికి దరఖాస్తులు మే 22లోపల చేసుకోవాలన్నారు. దూరప్రాంతాల విద్యార్థినిలకు హాస్టల్ సదుపాయం కలదు అన్నారు. మే 22 లోపు ఆన్లైన్లో అప్లికేషన్ పూర్తి చేసుకోవాలని అన్నారు. ఓసి, బిసి అభ్యర్థులు 200 రూపాయలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 150 రూపాయలు ఆన్లైన్లో చెల్లించాలన్నారు. ఆదర్శ పాఠశాలలో కార్పొరేటుకు దీటుగా ఎంపీసీ, బైపిసి, సీఈసీ, ఎం.ఈ.సి గ్రూపులకు విద్యబోధనలను అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వివరములకు ప్రిన్సిపాల్ నెంబర్ 9849215838,ఆఫీసు నందు సంప్రదించగలరు.

నేడు గంధం ఊరేగింపు

విశాలాంధ్ర - వెలుగోడు : పట్టణంలోని శ్రీమతి రోఖియాబి దర్గా ఉరుసు మహోత్సవము మే నెల ఒకటో తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. గురువారం రాత్రి 11గంటలకు దర్గా నిర్వాహకులు ఇంటి నుంచి గంధము ఊరేగింపు మేళతాలలతో, టపాసులమోతతో వైభవంగా నిర్వహిస్తారు. దర్గా డెకరేషన్‌కు సర్పంచ్ వేల్పుల జైపాల్, మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, బియ్యం ముర్తుజా, డాక్టర్ జాకీర్ హుస్సేన్ సహకారంతో అందించినట్లు దర్గా ముతవల్లి ఖాదర్ వలీ తెలిపారు. రెండవ తేదీ కమిటీ నాయకుల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేయడమైనదని అన్నారు. అదే రోజు ఉదయం 9గంటలకు జిల్లాస్థాయి బండలాగుడు ఎద్దుల పోటీలు 11గంటలకు గుండు బరువు ఎత్తే పోటీలు, బండీలాగు పోటీలు నిర్వహించబడును.

బాల్య వివాహం చేస్తున్న తల్లిదండ్రులపై కేసు నమోదు

విశాలాంధ్ర-రుద్రవరం : మండల కేంద్రం రుద్రవరం గ్రామ సమీపంలోని గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బాల్య వివాహం చేస్తున్న తల్లిదండ్రులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వరప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు మండలం కురుకుంద గ్రామానికి చెందిన మైనర్ బాలికను రుద్రవరం గ్రామానికి చెందిన అబ్బాయితో గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం దగ్గర వివాహం జరగగా ఆళ్లగడ్డ ఐసిడిఎస్ సిడిపిఓ తేజేశ్వరి సమాచారం మేరకు అక్కడికి చేరుకొని వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకు వచ్చి ఫిర్యాదు చేయగా అబ్బాయి అమ్మాయి తల్లిదండ్రులపై కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 01, మే 2025

పీఎం సూర్య ఘర్ పథకం అమలులో పురోగతి తీసుకొని రావాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం అమలులో పురోగతి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఏపీఎస్పీ డీసీఎల్ ఎస్ఈని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకం అమలు పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం కింద ఇప్పటివరకు 87 వేల 477 మంది రిజిస్టర్ అయ్యారని, ఎస్సీ, ఎస్టీ కింద 81 వేల 390 మంది ఇతరులు 6 వేల 87 మంది రిజిస్టర్ అయ్యారన్నారు. ఏపీఈఆర్సి నుండి ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అప్రూవల్ వచ్చిన వెంటనే ప్రాజెక్టులు ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్పీ డీసీఎల్ ఎస్ఈని ఆదేశించారు. ఇతరులకు సంబంధించి కేవలం 442 మాత్ర మే చేశారని వాటిలో కూడా పురోగతి తీసుకొని రావాలన్నారు. మోడల్ సోలార్ గ్రామాల కింద నియోజకవర్గానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు... అందులో భాగంగా 6 గ్రామ పంచాయతీలను, సీఎం హామీ కింద పుచ్చకాయలమాడ గ్రామ పంచాయతీని ఎంపిక చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏపీఎస్పీ డీసీఎల్ ఎస్ఈ ఉమాపతి, ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ ఓబులేసు, డీఆర్డీఏ పీడీ రమణారెడ్డి, మెప్మా పీడీ నాగశివ లీల, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఆదేశాలు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం

విశాలాంధ్ర - కర్నూలు: పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం ముందుకు రావడాన్ని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాధం హర్షం వ్యక్తం చేశారు. బుధవారం సీఆర్ భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 20 రోజులుగా నల్ల బార్లీ పొగాకు రైతుల సమస్యలు పరిష్కరించాలని ఒక క్వింటాల్ రూ.18 వేల చొప్పున తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించామన్నారు. ఈ ఆందోళనల ఫలితంగా విజయవాడలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు రైతు సంఘాల ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, పొగాకు కంపెనీల యాజమాన్యంతో చర్చించి తక్షణమే నల్లబర్లి పొగాకును కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. నల్ల బార్లీ పొగాకు సంబంధించిన కంపెనీలు ఐటీసీ, జీపీ, అలయన్స్, వీఎస్ కంపెనీలు తక్షణమే కొనుగోలు ప్రారంభించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఒక ఎకరా రూ.60 వేల వరకు పెట్టుబడి పెట్టి రైతులు పొగాకు అమ్మకం కోసం గోడౌన్ల దగ్గర తీసుకుపోతే వాపస్ పంపుతున్నారని, నాణ్యత లేదనే పేరుతో తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు నల్ల బార్లీ పొగాకును పొగాకు బోర్డు పరిధిలోకి తీసుకొని రావాలని రైతు సంఘం నాయకులు చర్చించగా అందుకు మంత్రి అంగీకరించారన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, నగర కార్యవర్గ సభ్యులు అన్వర్, ప్రజానాట్య మండలి నాయకులు మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

సింహాచలం ఘటనపై ఎంపీ దిగ్భ్రాంతి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: సింహాచలంలోని సింహాద్రి అప్పన్న స్వామి దేవాలయంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై ఎంపీ బస్తిపాటి నాగరాజు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆలయంలో భక్తులు మృతి చెందడం తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు. భారీ వర్షాల కారణంగా గోడ కూలడంతో జరిగిన ఈ ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానన్నారు. ఇక ప్రమాదం జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సహాయక చర్యలు చెపట్టిందన్న ఎంపీ నాగరాజు సీఎం చంద్రబాబు మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు, గాయపడిన వారికి రూ.3 లక్షలు చొప్పున్న పరిహారం ప్రకటించారని తెలిపారు.

ప్రశాంతంగా పాలీసెట్ పరీక్ష

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశానికి నిర్వహించే పాలిసెట్ ప్రవేశ పరీక్ష బుధవారం ప్రశాంతంగా జరిగిందని ప్రభుత్వ పాలిటెక్నిక్ ఫర్ మైనారిటీస్ కళాశాల పిన్సిపాల్, పాలిసెట్ జిల్లా సమన్వయకర్త ఓ. శ్రీధర్, జీవీ ఈశ్వర్ రెడ్డి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కర్నూలు, ఆదోని కేంద్రాలలో జరిగిన పరీక్షకు 7366 మందికిగాను 6442 మంది, 87.45 శాతం విద్యార్థులు హాజరయ్యారు. పాలిసెట్ కర్నూల్ డిస్ట్రిక్ట్ అబ్జర్వర్‌గాగా రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి.నాగేశ్వర రావు, టౌన్ అబ్సర్వర్ టి.శ్రీనివాసులు పర్యవేక్షణ చేయడము జరిగినది.

కిశోరి వికాసంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు బుధవారం ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయకుమారి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు, ఆశావర్కర్లకు కిశోరి వికాసంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలలకు తమ హక్కులు, సమస్యలు, వ్యవస్థలపై అవగాహన, సాధికారతపై అవగాహన కల్పించాలని సూచించారు. జ్ఞానమును పొందడం, అవగాహన, అంతర్గీకరణ వంటివి సాధకారత అన్నారు. వయస్సు పెరుగేకొద్ది శరీరంలో వచ్చే మార్పులను బాలలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశాల దరఖాస్తులకు ఆహ్వానం

విశాలాంధ్ర కర్నూలు ఎడ్యుకేషన్: ఉమ్మడి కర్నూలు జిల్లాలోకి పదో తరగతి పాస్ అయిన, ఫెయిల్ అయిన విద్యార్థులకు కృష్ణ వేణి ఐటీఐ కర్నూలు నందు చేరాలనుకుంటే వెంటనే సర్టిఫికేట్స్‌తో ఐటిఐకి దరఖాస్తు చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు కృష్ణవేణి ఐటీఐ సంప్రదించవలసినదిగా కరస్పాండెట్ డి.దామోదర్ చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెల 24వ తేదీ వరకు అవకాశం ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 8886997744, 8886997752 సెల్ నెంబర్ల ద్వారా సంప్రదించాలని కోరారు.

క్యాబినెట్ నిర్ణయంపై ఎంపీ హర్షం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : జనాభా లెక్కలతో పాటు కులగణను చేపట్టేందుకు కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడంపై కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. సర్వేలకు బదులుగా పారదర్శకంగా కులగణను చేపట్టి, జనాభా లెక్కల్లో కులగణను చేరుస్తూ నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. దేశంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు కులగణనతోనే అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందన్నారు. కులగణను జరిగినప్పుడే బీసీ కులాల వారు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మరింత అభివృద్ధి చెందుతారని ఎంపీ తెలిపారు.

పూలే విద్యాలయానికి భూమి పూజ

విశాలాంధ్ర -వెల్దుర్తి: మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల జ్యోతిరావు పూలే బీసీ విద్యాలయానికి టీడీపీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ ఎల్ఈ జ్ఞానేశ్వర్ గౌడ్ బుధవారం భూమి పూజా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సొంత భవనాలు లేక వసతులు సక్రమంగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ప్రభుత్వం బిసి జ్యోతిరావు పూలే హాస్టల్ మరియు స్కూలు నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిన్న హరి, బీసీ జ్యోతిరావు పూలే హై స్కూల్ చైర్మన్ నాగ సురేంద్ర, గిడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.

బసవేశ్వరునికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : శ్రీ బసవేశ్వర స్వామి జయంతి సందర్భంగా మండల పరిధిలోని తిరుమల నగర్ ఏరియా సమీపంలో ఉన్న శ్రీ బసవేశ్వర సర్కిల్లో బసవేశ్వర స్వామి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీనిత్,ఆదోని టౌన్ ప్రెసిడెంట్ నిసార్, తాయన్న,మాణిక్య రాజ్, కృష్ణ పలువురు పూలమాలలు, కయా కర్పూరం సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనిత మీడియతో మాట్లాడుతూ బసవేశ్వర స్వామి జయంతిని ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో నియంత వైఖరి పాలన పోయి ప్రజా స్వేచ్ఛ కోరేటటువంటి కాంగ్రెస్ పాలన రావాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పాలన వచ్చినప్పుడే అభివృద్ధి చెందుతుందని వర్ణించారు.

పన్ను రాయితీలకు విశేష స్పందన

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఆస్తి పన్ను బకాయిలపై 50శాతం వడ్డీ రాయితీ, 2025-26వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ముందస్తు పన్ను చెల్లింపులపై 5శాతం రాయితీ వినియోగానికి పన్నుదారుల నుండి విశేష స్పందన లభించిందని నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ నెల ఆరంభంలో ఆస్తి పన్ను బకాయిలపై 50శాతం వడ్డీ మాఫీ, ముందస్తు చెల్లింపులపై 5శాతం పన్ను రాయితీ అవకాశం ఏప్రిల్ 30 వరకు కల్పించిందని పేర్కొన్నారు. ఏప్రిల్ నెలలో రూ.23.66 కోట్ల ఆస్తి పన్నులు వసూలు అయ్యాయని, అందులో రూ.21.86 కోట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్నులు కాగా మిగిలిన రూ.1.86 కోట్లు మొండి బకాయిలని పేర్కొన్నారు. ఆస్తి పన్నుపై 5శాతం రాయితీని 29శాతం పన్నుదారులు వినియోగించుకున్నారని కమిషనర్ తెలిపారు.

అరసం ఆధ్వర్యంలో శ్రీశ్రీ జయంతి

విశాలాంధ్ర - కర్నూలు : సీపీఐ జిల్లా కార్యాలయం నుండి శ్రీరంగం శ్రీనివాసరావు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమనికి అరసం నగర ప్రధాన కార్యదర్శి జీవీ ప్రమోద్ చక్రవర్తి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గం సభ్యులు రామాంజనేయులు పాల్గొని, శ్రీశ్రీకి పూల మాల వేసి నివాళులు అర్పించారు. శ్రీ శ్రీ గారు అభ్యుదయ, శ్రామిక, స్వరాజ్య పోరాటాన్ని సామాజిక విప్లవాన్ని అతని అక్షర రూపంలో మహాప్రస్థానం లో ఎన్నో కవితలు వ్రాసి కార్మికుల పట్ల, పెట్టుబడి వ్యవస్థ ల పైన తన సాహిత్యం తో విప్లవాన్ని సృష్టించారని తెలిపారు. కార్యక్రమంలో అరసం ఉపాధ్యక్షులు రాజా రమేష్ బాబు, ఏఐవైఎఫ్ శ్రీనివాసులు, విశాలాంధ్ర మేనేజర్, నాగరాజు, రమేష్, చిలక భాస్కర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

ఘనంగా శ్రీశ్రీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పత్తికొండ: పట్టణంలోని శాంతి టాలెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం శ్రీరంగం శ్రీనివాసరావు 115వ జయంతి వేడుకలను అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అభ్యుదయ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అభ్యుదయ కవిత్వానికి, తాజ్‌మహల్ నిర్మాణానికి పునాది వేసిన మేస్త్రి శ్రీశ్రీ కవిత్వానికి జేజేలు పలికారన్నారు. ధనవంతులు, పేదవాళ్లు, శ్రామికులు, శ్రమదోపిడి వ్యవస్థ ఉన్నంతకాలం మరో ప్రపంచం నిర్మాణం అయ్యేంత వరకు సమ సమాజం పుట్టుకొచ్చేంత వరకు శ్రీశ్రీ కవిత్వం మనల్ని నడిపిస్తూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, అభ్యుదయ రచయితల సంఘం నాయకులు మండ్ల వెంకటేశ్వర్లు, చాంద్ బాష, రహంతుల్లా, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన మాస్టర్ ప్లాన్ మేరకు నిర్మాణాలు చేపట్టాలి

విశాలాంధ్ర - ఆదోని : ఆదోని మున్సిపల్ పరిధిలో నూతన మాస్టర్ ప్లాన్ అమల్లో ఉంటుందని, నూతన మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ కృష్ణ, టీపీఓ బాల మద్దయ్య తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలోని డిస్ప్లే బోర్డులో నూతన మాస్టర్ ప్లాన్‌ను ప్రచురణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025లో నూతన మాస్టర్ ప్లాన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, నిబంధనలకు అనుగుణంగా ప్రజలు నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. మున్సిపల్ పరిధితో పాటు రూరల్ పరిధిలో చేర్పులు మార్పుల్లో భాగంగా ఐదు కిలోమీటర్ల మేర పరిధి వరకు మాస్టర్ ప్లాన్ డ్రాయింగ్ సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు. ప్రజలు, నిర్మాణదారులు మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా నిబంధనలు పాటిస్తేనే నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని సూచించారు. ప్రజల సౌకర్యార్థం నూతన మాస్టర్ ప్లాన్ డ్రాయింగ్‌ను మున్సిపల్ కార్యాలయావరణంలో పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ సెక్రెటరీ రాఘవ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీటీ సేవలను కొనసాగించాలి : సీపీఐ

విశాలాంధ్ర-పత్తికొండ: ఆర్డీటీ సేవలను యధా విధిగా కొనసాగించాలని సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ డిమాండ్ చేశా రు. బుధవారం సీపీఐ ప్రతినిధి బృందం ఆర్డీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ సుదర్శన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో అనేక గ్రామాలకు ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ అనేక సేవలు అందిస్తుందని, ఆర్డీటీకి మతం, ప్రాంతం, రాజకీయ భేదం అనేది లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్‌ను రెన్యువల్ చేసి, ఆర్డీటీ అందిస్తున్న సేవలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, నాయకులు రాజప్ప, సిద్ద లింగప్ప పాల్గొన్నారు.

గృహ నిర్మాణం పథకానికి ధరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల పరిధిలోని వివిధ గ్రామాలలో అర్హులైన పేదలు గృహ నిర్మాణానికి ధరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ గీతా ప్రియదర్శిని కోరారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఇళ్లులేని పేదలందరికీ గృహ నిర్మాణం పథకం కింద ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. గృహ నిర్మాణం పథకం కింద 3 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇచ్చి నిర్మాణం చేపడుతుందన్నారు. అర్హులైన వారు గ్రామ సచివాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర -వెల్దుర్తి: ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు కోరారు. బుధవారం స్థానిక కార్యాలయంలో జాతీయ మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారం ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం తమ అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది రెండు కోట్లు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, అధికారం చేపట్టి 11 ఏళ్లు కావస్తున్నా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా యువతను మతం పేరుతో రెచ్చగొడుతున్నారన్నారు. అనంతరం యువతుల ఉద్యమ స్ఫూర్తి నెలకొల్పడావడానికి తిరుపతిలో ఈ నెల 15 నుండి 18 వరకు జరిగే ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు వేదిక కానున్నాయని, జాతీయ మహాసభల్లో మొదటి రోజు 15 వేల మందితో ర్యాలీ బహిరంగ సభ నిర్వహించిన అనంతరం మూడు రోజుల దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి వెయ్యి మంది ప్రతినిధులతో మహాసభలో దేశవ్యాప్తంగా నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కోసం ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామన్నారు. ఈ మహాసభకు అధిక సంఖ్యలో యువత యువకులు నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల ఉపాధ్యక్షులు బ్రహ్మం, సహాయ కార్యదర్శి ఎల్లా శేఖర్, మండల నాయకులు ఏరేష్ పాల్గొన్నారు.

అభ్యుదయవాది మహాత్మా బసవేశ్వరుడు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: సమాజంలో కుల, వర్ణ, లింగ వివక్షతను వ్యతిరేకించి, సమసమాజం కోసం పోరాడిన అభ్యుదయ వాది మహాత్మా బసవేశ్వరుడు అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కొనియాడారు. బుధవారం మహాత్మా శ్రీ బసవేశ్వర 892వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా యువజన సంక్షేమ శాఖ - సెట్కూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మా శ్రీ బసవేశ్వర చిత్రపటానికి జిల్లా కలెక్టర్, వీరశైవ, జంగమ సంఘాల నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు తన వచన సాహిత్యంతో, అభ్యుదయ భావాలతో, ప్రజలందరిని కుల మతాలకతీతంగా ఏకం చేసిన మహనీయుడు అని కొనియాడారు. కర్నూలు నగరంలో మహాత్మా బసవేశ్వరుని పేరుతో ఒక సర్కిల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం హర్షించదగ్గ విషయమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెట్కూర్ సీఈవో డా.వేణుగోపాల్, వీరశైవ ఐక్య సంఘం అధ్యక్షులు ఏజీ మల్లికార్జునప్ప, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరప్ప, సంఘ సభ్యులు విశ్వేశ్వరయ్య, శివరాజ్, యాగంటయ్య, శెట్టి వీర శేఖరప్ప, యాగంటి ఈశ్వర్, మల్లికార్జునయ్య, వీరశైవ, జంగమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత పర్యవేక్షకుల తనిఖీ

విశాలాంధ్ర - సి.బెళగల్: గతంలో చేపట్టిన పుష్కర ఘాట్ల నిధుల ఖర్చుపై నాణ్యత పర్యవేక్షకులు తనిఖీ నిర్వహించారు. 2019-20లో పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యాల కల్పనలో భాగంగా ప్రభుత్వం వెచ్చించిన నిధుల ఖర్చుపై నాణ్యత పర్యవేక్షణ బృందం బుధవారం క్షేత్ర స్థాయిలో తనిఖీ చేపట్టారు. కర్నూల్ నుండి గుండ్రేవుల వరకు బీటీ రోడ్లు, పుష్కరాల కొరకు పుష్కర ఘాట్లు వంటివి నది తీరం వెంట గ్రామాల దగ్గర నిర్మించేందుకు ప్లాన్ వర్క్ నిధులు రూ.32 కోట్లు ప్రభుత్వం వెచ్చించి నిర్మించింది. బీటి రోడ్డు సుమారు 13.5 కిలోమీటర్ల మేర కాంట్రాక్టర్ పనులు చేపట్టారు. బుధవారం ఎస్ఈజీ చంద్రశేఖర్, ఈఈ కృష్ణా రెడ్డి, డిఈ వెంకటేశ్వర రెడ్డి, జేఈలు సోమశేఖర్, రమణలు ఆర్ అండ్ బీ శాఖ నుండి ఈఈ సురేష్ బాబు, డీఈలు నాగరాజు, రవిచంద్రలు, అప్పటి ఏఈ భార్గవ్, ప్రస్తుత ఏఈ ఫయాబీలు పాల్గొని ఆరు చోట్ల బీటి రోడ్డుకు యంత్రాలతో రంధ్రాల ద్వారా నాణ్యతను పరిశీలించారు. ప్రస్తుతం నాబార్డు కింద రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా సాగుతున్నాయని ఈ పుష్కర నిధుల ఖర్చులు, పుష్కర పనులు మినహా నాబార్డు పనులు నిధులు వినియోగంపై బిల్లులు అంచనా వేయడం జరుగుతుందన్నారు.

ఉపాధి హామీ కూలీని ఆదుకోవాలి

విశాలాంధ్ర-పత్తికొండ: మండలంలోని దూదేకొండ గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీ పింజరి ఖాశీం ను ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నబీ రసూల్, సీపీఐ ఎంపీటీసీ పెద్ద ఈరన్న డిమాండ్ చేశారు. బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏపీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తికొండ మండలం దూదేకొండ గ్రామ సమీపంలో ఉపాధి హామీ పథకం పనులు చేస్తుండగా పాము కాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పింజరి ఖాశీంను ఆదుకోవాలన్నారు. పని ప్రదేశంలో ఖాసీం పాముకాటుకు గురి కావడంతో వైద్య సేవలు అందించిన డాక్టర్లు నెల రోజులపాటు బెడ్ రెస్ట్ తీసుకోవాలని సూచించడం జరిగిందని, వైద్య ఖర్చుల నిమిత్తం అధికారులు ఉపాధి హామీ పథకం కింద ఖాశీంకు మస్టర్లు వేసి నెలరోజుల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కారన్న, కారుమంచి, నెట్టి కంటయ్య, మాదన్న, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

కేడీసీసీ బ్యాంకు చైర్మన్‌గా నియమించడం హర్షనీయం

విశాలాంధ్ర - సి.బెళగల్: టీడీపీ జిల్లా నాయకులు విష్ణువర్ధన్ రెడ్డిని జిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియమించడం హర్షించదగ్గ విషయమని మండల టీడీపీ నాయకులు ఈరన్న గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో టీడీపీ నాయకులు వీరన్న గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఎన్నో ఏళ్లుగా విష్ణువర్ధన్ రెడ్డి టీడీపీలో ఉండి కోడుమూరు నియోజకవర్గంలో ప్రజల పక్షాన ఉండి ప్రజలకు ఏ చిన్న ఆపద వచ్చిన నేనున్నానంటూ ప్రజల పక్షాన పోరాడే నాయకునిగా గుర్తింపు పొందాడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంపీటీసీ వీరన్న గౌడ్‌తో పాటు చికెన్ వీరన్న, గౌస్ బాష తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలు ఉంటాయా.. ఊడతాయా

విశాలాంధ్ర - ఆదోని రూరల్: గ్రామాల్లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలతో ఉంటాయా ఊరుతాయన్న అభిప్రాయం ప్రశ్నార్థకంగా మారిందని ఎస్టీయూ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వీరి చంద్ర యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. జీవో నెంబర్ 117 రద్దు చేసి ఉన్నత పాఠశాలల నుంచి 3,4,5 తరగతులు వెనక్కి తీసుకురావాలనే ఉద్దేశంతో 1550 ఉన్నత పాఠశాలలో 1,2 తరగతులను చేర్చి ఒకటి నుండి 10వ తరగతి వరకు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. ఉన్నత పాఠశాలకు ప్రాధాన్యత ఇవ్వడంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక పాఠశాలలు కనుమరుగయ్యే పరిస్థితులు దాపరించి ఉన్నాయన్నారు. జీవో నెంబర్ 117 కొనసాగితే గ్రామాల్లో బడులు ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందని ఆగ్రహ వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రాథమిక విద్యారంగాన్ని కాపాడాలని కోరారు.

ర్యాంప్‌లు ఉండేలా చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర - బ్యూరో కర్నూలు: ప్రభుత్వ కార్యాలయాలు అన్నిటిలోనూ ర్యాంప్‌లు ఉండే విధంగా చర్యలు చేపడతామని డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి వైకల్య కమిటీ సమావేశాన్ని సంబంధిత అధికారులతో డీఆర్ఓ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో శారీరక దివ్యాంగులకు ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు అప్రూవ్ చేసేవి చాలా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. జిల్లా స్థాయి వైకల్య కమిటీ సమావేశాన్ని ఆరు నెలలకోసారి నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని డిఆర్ఓ తెలిపారు. మెంబర్లు తన దృష్టికి తీసుకొని వచ్చిన ప్రతి సమస్యని పరిశీలించి వాటిని కలెక్టర్ గారి దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రాయిస్ ఫాతిమా, ఎల్డీఎం రామచంద్రరావు, జిల్లా స్థాయి వైకల్య కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ ప్రధాన ఆచార్యులు వీవీఎస్ కుమార్

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: ఆదర్శ ప్రధాన ఆచార్యులు డాక్టర్ వీవీఎస్ కుమార్ అని రాయలసీమ యూనివర్సిటీ వీసీ, క్లస్టర్ యూనివర్సిటీ ఇంచార్జి వీసీ ఆచార్య వి.వెంకట బసవరావు అన్నారు. బుధవారం క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, క్లబ్ సిబ్బంది ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీవీ సుబ్రహ్మణ్య కుమార్ సేవా విరమణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా క్లస్టర్ యూనివర్సిటీ ఇంచార్జి వీసీ ఆచార్య వి.వెంకట బసవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ అధ్యాపక వృత్తి అందరూ చేపడతారని కానీ బోధన, బోధనేతర సిబ్బంది ప్రతి ఒక్కరూ హర్షించే విధంగా పరిపాలన సాగించాలంటే ఒక్క సుబ్రహ్మణ్య కుమార్ కే చెందుతుందని ఆయన నాలుగేళ్లుగా ప్రిన్సిపాల్‌గా దిగ్విజంగా సేవలందించడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ఆయన శేష జీవితం ఆనందంగా గడవాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని కోరారు. ప్రిన్సిపాళ్లు మహబూబ్ బాషా శివారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.దేవికా రాణి, అధ్యాపకులు అక్తర్ బాను, పార్వతి, అనూష, విమల, వెంకన్న సురేష్, కుమార్ వీవీఎస్ కుమార్ కుటుంబ సభ్యులు, స్టాఫ్ సెక్రటరీ రాఘవేందర్ రెడ్డి,కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా సుంకులమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర-ఆస్పరి: మండల పరిధిలోని చిన్న హెూతూరు గ్రామంలో బుధవారం సుంకులమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, కలశ ప్రతిష్ఠాపన మహెూత్సవంను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత రెండు రోజులుగా ఎంతో భక్తి శ్రద్ధలతో శ్రీమతం జగదీశ్వరయ్య స్వామి, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం నూతన ఆలయంలో ప్రాత కాల పూజ, నూతన విగ్రహములకు అభిషేకము, అమ్మవారి ప్రాణ ప్రతిష్ఠ, గోపురం కలశ ప్రతిష్ఠ, పూర్ణాహుతి, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి మహిళలు ఒడి బియ్యం తీసుకువెళ్లి అమ్మవారికి సమర్పించారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. రాత్రి భజన కార్యక్రమాలు చేపట్టారు. వచ్చేసిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. సుంకులమ్మ తల్లి కరుణ కటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆ తల్లిని వేడుకున్నానని ఎమ్మెల్యే తెలిపారు. సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు సర్పంచ్ హరికృష్ణ, ఎంపీటీసీ మౌనిక, వైసీపీ మండల కన్వీనర్ బసవరాజు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, గురువారం 01, మే 2025

పీఎం సూర్య ఘర్ పథకం అమలులో పురోగతి తీసుకొని రావాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం అమలులో పురోగతి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఏపీఎస్పీ డీసీఎల్ ఎస్ఈని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకం అమలు పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం కింద ఇప్పటివరకు 87 వేల 477 మంది రిజిస్టర్ అయ్యారని, ఎస్సీ, ఎస్టీ కింద 81 వేల 390 మంది ఇతరులు 6 వేల 87 మంది రిజిస్టర్ అయ్యారన్నారు. ఏపీఈఆర్సి నుండి ఎస్సీ, ఎస్టీ లకు సంబంధించిన అప్రూవల్ వచ్చిన వెంటనే ప్రాజెక్టులు ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్పీ డీసీఎల్ ఎస్ఈని ఆదేశించారు. ఇతరు లకు సంబంధించి కేవలం 442 మాత్ర మే చేశారని వాటిలో కూడా పురోగతి తీసుకొని రావాలన్నారు. మోడల్ సోలార్ గ్రామాల కింద నియోజక వర్గానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు... అందులో భాగంగా 6 గ్రామ పంచాయతీలను, సీఎం హామీ కింద పుచ్చకాయలమాడ గ్రామ పంచాయతీని ఎంపిక చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏపీఎస్పీ డీసీఎల్ ఎస్ఈ ఉమాపతి, ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ ఓబులేసు, డీఆర్డీఏ పీడీ రమణారెడ్డి, మెప్మా పీడీ నాగశివ లీల, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బసవ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కోడుమూరు: పట్టణంలోని మెయిన్ బజార్ నందు వెలసిన శ్రీ పేట మల్లేశ్వరస్వామి ఆలయంలో శ్రీశ్రీశ్రీ బసవేశ్వరస్వామి జయంతి వేడుకలను వీరశైవులు భక్తులు ఎంతో వైభవంగా నిర్వహించారు.బుధవారం పట్టణంలోని స్థానిక శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆలయ అర్చకులు సంగాల శివయ్యస్వామి, జంగం సర్వేశ్వరస్వామి, ఈశ్వరయ్య, చంద్రశేఖరయ్యల వేద మంత్రాల మధ్య వీరశైవ లింగాయతి దైవాచార సంక్షేమ సంఘం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వీరశైవుల ఆరాధ్య దైవం,విశ్వ గురువు మహాత్మా బసవేశ్వరస్వామి 892వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.బసవ జయంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం శివలింగం,పార్వతిదేవి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, నందీశ్వరుడు విగ్రహాలకు మహా రుద్రాభిషేకం, పంచద్రవ్యాభిషేకం వంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వీరశైవులు శివాష్టోత్తర శతనామావళి, బసవేశ్వర శతనామావళి, బిల్వాష్టకం, లింగాష్టకం ఆచరించి, కుంకుమార్చన వంటి పూజల అనంతరం మహా మంగళహారతి చేసి భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. సాయంత్రం వివిధ రకాల పూలాలంకరణలతో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై శ్రీ బసవేశ్వర స్వామి చిత్రపటాన్ని ఉంచి, సన్నాయి మేళం కున్నూరు గ్రామస్తులచే నందికోల సేవతో వీరశైవ భక్తులందరూ ఖడ్గాలు చదువుతూ ఊరేగింపు నిర్వహించారు.ఊరేగింపు శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయం నుంచి మెయిన్ బజార్,పాత బస్టాండు, కోట్ల సర్కిల్ మీదుగా రాములవారి ఆలయం వద్దకు చేరుకొని అక్కడి నుంచి వెంకటగిరి రోడ్డు మీదుగా సంత బజార్, బేపారం వీధి, చౌడేశ్వరివీధి, తేరు బజార్, మునిమంద మీదుగా తిరిగి మెయిన్ బజార్ లోని ఆలయం వద్దకు చేరుకుంది. బసవేశ్వర చిత్రపటం ఊరేగింపు సందర్భంగా మండలంలోని వీరశైవులు ముఖ్యంగా చిన్నారులు, యువతీ, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై గ్రామోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలోఎస్ జీ.శంకర్ బాబు, శెట్టి వీరప్ప, రంగాపురం బసన్న, శెట్టి సతీష్ కుమార్, ఎంజీ దామోదర్, ఎస్‌జీ శ్రీకాంత్, ఎస్‌జీ చంద్రశేఖర్, గాజుల కృష్ణమోహన్,ఆకుల రవీంద్రనాథ్, ఆకుల కాశీ విశ్వనాథ్, ఆకుల ధనుంజయ,బలిజ నాగప్ప, బి.పరమేష్, ఎస్‌జీ సంతోష్, ఆకుల ఆనంద్, చింత బసవరాజు, చిప్పే దీపక్, ఎస్ జి నాగేంద్ర పాల్గొన్నారు.

బసవేశ్వర చిత్రపటాన్ని ఎద్దుల బండ్లపై ఊరేగింపు

విశాలాంధ్ర- ఆలూరు: 892 బసవ జయంతి సందర్భంగా కోటవీధిలో భీమిలింగేశ్వర ఆలయం నుండి అరికర రోడ్డు లో ఉన్న మర్రి స్వామి మఠం వరకు ఎద్దులు బండ్లుపై శ్రీ బసవేశ్వర చిత్రపటం ఊరేగింపు కార్యక్రమం జరిగినది. బుధవారం ఉదయం భీమి లింగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో స్వామి వారికి రుద్రాభిషేకం, కుంకుమార్చన, బిల్వ అభిషేకం, నిర్వహించారు. ఊరేగింపు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బిలేహాల్ మల్లికార్జున స్వామి, గౌసిద్దయ్య స్వామి, శివ రుద్రయ్య స్వామి, యుగేందర్ స్వామి, విశ్వేశ్వరయ్య స్వామి, ఆలయ కమిటీ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి అని నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. బుధవారం నగరపాలకలో పారిశుద్ధ్య తనిఖీదారులుగా పనిచేస్తూ పదవి విరమణ పొందిన యు.హరినాథ్, యూ.శ్రీనివాసులకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని కౌన్సిల్ హాల్లో ఆత్మీయ వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడి, ప్రోత్సాహించిన కుటుంబ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ఆర్ఓ ఇశ్రాయేల్, సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, సూరరంగా బాబు, ఆర్ఐ శ్రీకాంత్, పాల్గొన్నారు.

హిట్ అండ్ రన్ కేసులపై సమీక్ష

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నందు కర్నూలు, నంద్యాల జిల్లా అధికారులతో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి బుధవారం సమీక్ష నిర్వహించారు. అధికారులు న్యాయమూర్తికి కర్నూలు జిల్లా నందు 76, నంద్యాల జిల్లా 38 హిట్ అండ్ రన్ కేసులు ప్రాసెస్‌లో కలవని తెలిపారు. ఈ కేసులను త్వరిత గతిన పరిష్కరించి భాదితులకు సరైన నష్ట పరిహారం ఇప్పించవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా రెవెన్యూ ఆఫీసర్ రాము నాయక్, కర్నూలు రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ భారతి చవాన్, కర్నూలు డిస్ట్రిక్ట్ రెవిన్యూ ఆఫీస్ సూపరింటెండెంట్ రాజేశ్వరి, ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, డీసీఆర్‌బీ, సీఐ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ర్యాంప్‌లు ఉండేలా చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర - బ్యూరో కర్నూలు: ప్రభుత్వ కార్యాలయాలు అన్నిటిలోనూ ర్యాంప్‌లు ఉండే విధంగా చర్యలు చేపడతామని డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి వైకల్య కమిటీ సమావేశాన్ని సంబంధిత అధికారులతో డీఆర్ఓ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో శారీరక దివ్యాంగులకు ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు అప్రూవ్ చేసేవి చాలా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. జిల్లా స్థాయి వైకల్య కమిటీ సమావేశాన్ని ఆరు నెలలకోసారి నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని డిఆర్ఓ తెలిపారు. మెంబర్లు తన దృష్టికి తీసుకొని వచ్చిన ప్రతి సమస్యని పరిశీలించి వాటిని కలెక్టర్ గారి దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రాయిస్ ఫాతిమా, ఎల్డీఎం రామచంద్రరావు, జిల్లా స్థాయి వైకల్య కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు...

పదవి విరమణ పొందిన తహశీల్దార్‌కు సన్మానం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: పదవీ విరమణ పొందిన తాసిల్దార్ దేవచంద్రశేఖర్ దంపతులకు రెవెన్యూ సిబ్బంది శాలువ కప్పి పూలమాలతో బుధవారం ఘనంగా సన్మానించారు. తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన సభను ఉద్దేశించి తహశీల్దార్ మాట్లాడుతూ 1982లో జూనియర్ అసిస్టెంట్ గాఉద్యోగ బాధ్యతలు చేపట్టానన్నారు. ఉద్యోగ బాధ్యతలకు సహకరించిన ప్రతి అధికారికి, రైతులకు, ప్రజలకు ప్రజా ప్రతినిధులు, బంధుమిత్రులకు, ప్రత్యేకమైన కృతజ్ఞతలు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ రాజ్, ఆర్ఐ మనోహర్, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి, వీఆర్వోలు వెంకటేశ్వర్లు, నారాయణ, అయ్యన్న, ప్రహల్లాద, శ్రీధర్, అనిల్, వెంకటేశ్వర్లు, నాగరత్నమ్మ, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ

విశాలాంధ్ర-చిప్పగిరి: ప్రజా సేవల్లో వైద్య సేవ ఎంతో ప్రాముఖ్యత అయినదని చిప్పగిరిప్రభుత్వ డాక్టర్ అఫ్రోజ్ జహన్, పార్వతమ్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పబ్లిక్ హెల్త్ నర్స్‌గా విమలాదేవి విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో భాగంగా పదవి విరమణ తప్పనిసరి. ఇందులో భాగంగానే బుధవారం విమల దేవి పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ నందు పదవి విరమణ పొందిన విమలాదేవిని శాలువాలు పూలదండలతో ఘనంగా సన్మానించారు. 38 ఏళ్ల పాటు ప్రజలకు విమలాదేవి విలువైన సేవలు అందించారని కొనియాడారు. సీహెచ్ఓ వెంకటేశ్వర్లుతో పాటు వైద్య సిబ్బంది రామ్మోహన్, పద్మావతి, కృష్ణ ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర -వెల్దుర్తి: ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు కోరారు. బుధవారం స్థానిక కార్యాలయంలో జాతీయ మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారం ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం తమ అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది రెండు కోట్లు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, అధికారం చేపట్టి 11 ఏళ్లు కావస్తున్నా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా యువతను మతం పేరుతో రెచ్చగొడుతున్నారన్నారు. అనంతరం యువతుల ఉద్యమ స్ఫూర్తి నెల కొల్పడావడానికి తిరుపతిలో ఈ నెల 15 నుండి 18 వరకు జరిగే ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు వేదిక కానున్నాయని, జాతీయ మహాసభల్లో మొదటి రోజు 15 వేల మందితో ర్యాలీ బహిరంగ సభ నిర్వహించిన అనంతరం మూడు రోజుల దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి వెయ్యి మంది ప్రతినిధులతో మహాసభలో దేశవ్యాప్తంగా నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కోసం ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామన్నారు. ఈ మహాసభకు అధిక సంఖ్యలో యువత యువకులు నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల ఉపాధ్యక్షులు బ్రహ్మం, సహాయ కార్యదర్శి ఎల్లా శేఖర్, మండల నాయకులు ఏరేష్ పాల్గొన్నారు.

అభ్యుదయవాది మహాత్మా బసవేశ్వరుడు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: సమాజంలో కుల, వర్ణ, లింగ వివక్షతను వ్యతిరేకించి, సమసమాజం కోసం పోరాడిన అభ్యుదయ వాది మహాత్మా బసవేశ్వరుడు అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కొనియాడారు. బుధవారం మహాత్మా శ్రీ బసవేశ్వర 892వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా యువజన సంక్షేమ శాఖ - సెట్కూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మా శ్రీ బసవేశ్వర చిత్రపటానికి జిల్లా కలెక్టర్, వీరశైవ, జంగమ సంఘాల నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు తన వచన సాహిత్యంతో, అభ్యుదయ భావాలతో, ప్రజలందరిని కుల మతాలకతీతంగా ఏకం చేసిన మహనీయుడు అని కొనియాడారు. కర్నూలు నగరంలో మహాత్మా బసవేశ్వరుని పేరుతో ఒక సర్కిల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం హర్షించదగ్గ విషయమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెట్కూర్ సీఈవో డా.వేణుగోపాల్, వీరశైవ ఐక్య సంఘం అధ్యక్షులు ఏజీ మల్లికార్జునప్ప, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరప్ప, సంఘ సభ్యులు విశ్వేశ్వరయ్య, శివరాజ్, యాగంటయ్య, శెట్టి వీర శేఖరప్ప, యాగంటి ఈశ్వర్, మల్లికార్జునయ్య, వీరశైవ, జంగమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీని ఆదుకోవాలి

విశాలాంధ్ర-పత్తికొండ: మండలంలోని దూదేకొండ గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీ పింజరి ఖాశీం ను ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నబీ రసూల్, సీపీఐ ఎంపీటీసీ పెద్ద ఈరన్న డిమాండ్ చేశారు. బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏపీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తికొండ మండలం దూదేకొండ గ్రామ సమీపంలో ఉపాధి హామీ పథకం పనులు చేస్తుండగా పాము కాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పింజరి ఖాశీంను ఆదుకోవాలన్నారు. పని ప్రదేశంలో ఖాసీం పాముకాటుకు గురి కావడంతో వైద్య సేవలు అందించిన డాక్టర్లు నెల రోజులపాటు బెడ్ రెస్ట్ తీసుకోవాలని సూచించడం జరిగిందని, వైద్య ఖర్చుల నిమిత్తం అధికారులు ఉపాధి హామీ పథకం కింద ఖాశీంకు మస్టర్‌లు వేసి నెలరోజుల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కారన్న, కారుమంచి, నెట్టి కంటయ్య, మాదన్న, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలు ఉంటాయా.. ఊడతాయా

విశాలాంధ్ర - ఆదోని రూరల్: గ్రామాల్లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలతో ఉంటాయా ఊరుతాయన్న అభిప్రాయం ప్రశ్నార్థకంగా మారిందని ఎస్టీయూ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వీరి చంద్ర యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. జీవో నెంబర్ 117 రద్దు చేసి ఉన్నత పాఠశాలల నుంచి 3,4,5 తరగతులు వెనక్కి తీసుకురావాలనే ఉద్దేశంతో 1550 ఉన్నత పాఠశాలలో 1,2 తరగతులను చేర్చి ఒకటి నుండి 10వ తరగతి వరకు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. ఉన్నత పాఠశాలకు ప్రాధాన్యత ఇవ్వడంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక పాఠశాలలు కనుమరుగయ్యే పరిస్థితులు దాపరించి ఉన్నాయన్నారు. జీవో నెంబర్ 117 కొనసాగితే గ్రామాల్లో బడులు ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందని ఆగ్రహ వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రాథమిక విద్యారంగాన్ని కాపాడాలని కోరారు.

నాణ్యత పర్యవేక్షకుల తనిఖీ

విశాలాంధ్ర - సి.బెళగల్: గతంలో చేపట్టిన పుష్కర ఘాట్ల నిధుల ఖర్చుపై నాణ్యత పర్యవేక్షకులు తనిఖీ నిర్వహించారు. 2019-20లో పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యాల కల్పనలో భాగంగా ప్రభుత్వం వెచ్చించిన నిధుల ఖర్చుపై నాణ్యత పర్యవేక్షణ బృందం బుధవారం క్షేత్ర స్థాయిలో తనిఖీ చేపట్టారు. కర్నూల్ నుండి గుండ్రేవుల వరకు బీటీ రోడ్లు, పుష్కరాల కొరకు పుష్కర ఘాట్లు వంటివి నది తీరం వెంట గ్రామాల దగ్గర నిర్మించేందుకు ప్లాన్ వర్క్ నిధులు రూ.32 కోట్లు ప్రభుత్వం వెచ్చించి నిర్మించింది. బీటి రోడ్డు సుమారు 13.5 కిలోమీటర్ల మేర కాంట్రాక్టర్ పనులు చేపట్టారు. బుధవారం ఎస్ఈజీ చంద్రశేఖర్, ఈఈ కృష్ణా రెడ్డి, డిఈ వెంకటేశ్వర రెడ్డి, జేఈలు సోమశేఖర్, రమణలు ఆర్ అండ్ బీ శాఖ నుండి ఈఈ సురేష్ బాబు, డీఈలు నాగరాజు, రవిచంద్రలు, అప్పటి ఏఈ భార్గవ్, ప్రస్తుత ఏఈ ఫయాజ్‌లు పాల్గొని ఆరు చోట్ల బీటి రోడ్డుకు యంత్రాలతో రంధ్రాల ద్వారా నాణ్యతను పరిశీలించారు. ప్రస్తుతం నాబార్డు కింద రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా సాగుతున్నాయని ఈ పుష్కర నిధుల ఖర్చులు, పుష్కర పనులు మినహా నాబార్డు పనులు నిధులు వినియోగంపై బిల్లులు అంచనా వేయడం జరుగుతుందన్నారు.

కేడీసీసీ బ్యాంకు చైర్మన్‌గా నియమించడం హర్షనీయం

విశాలాంధ్ర - సి.బెళగల్: టీడీపీ జిల్లా నాయకులు విష్ణువర్ధన్ రెడ్డిని జిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియమించడం హర్షించదగ్గ విషయమని మండల టీడీపీ నాయకులు ఈరన్న గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో టీడీపీ నాయకులు వీరన్న గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఎన్నో ఏళ్లుగా విష్ణువర్ధన్ రెడ్డి టీడీపీలో ఉండి కోడుమూరు నియోజకవర్గంలో ప్రజల పక్షాన ఉండి ప్రజలకు ఏ చిన్న ఆపద వచ్చిన నేనున్నానంటూ ప్రజల పక్షాన పోరాడే నాయకునిగా గుర్తింపు పొందాడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంపీటీసీ వీరన్న గౌడ్‌తో పాటు చికెన్ వీరన్న, గౌస్ బాష తదితరులు పాల్గొన్నారు.

ర్యాంప్‌లు ఉండేలా చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర - బ్యూరో కర్నూలు: ప్రభుత్వ కార్యాలయాలు అన్నిటిలోనూ ర్యాంప్‌లు ఉండే విధంగా చర్యలు చేపడతామని డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి వైకల్య కమిటీ సమావేశాన్ని సంబంధిత అధికారులతో డీఆర్ఓ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో శారీరక దివ్యాంగులకు ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు అప్రూవ్ చేసేవి చాలా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. జిల్లా స్థాయి వైకల్య కమిటీ సమావేశాన్ని ఆరు నెలలకోసారి నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని డిఆర్ఓ తెలిపారు. మెంబర్లు తన దృష్టికి తీసుకొని వచ్చిన ప్రతి సమస్యని పరిశీలించి వాటిని కలెక్టర్ గారి దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రాయిస్ ఫాతిమా, ఎల్డీఎం రామచంద్రరావు, జిల్లా స్థాయి వైకల్య కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

విశాలాంధ్ర-అవుకు: బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని మండల అభివృద్ధి అధికారి వెంగన్న అన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు శివమ్మ, పావని ఆధ్వర్యంలో గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం నందు కిశోరి వికాసం కార్యక్రమం పై ఏఎన్ఎం, అంగన్వాడి, ఎమ్మెస్ కే లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంగన్న మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండేలా చూడాలని వారిని గుర్తించి ప్రతి రెండవ నాలుగవ శనివారాలు సమావేశాలు నిర్వహించి వారికి అవగాహన కల్పించాలని అన్నారు. ఆరోగ్యం, పోషణ, రక్షణ, విద్య, సాధికారత, లైంగిక సమానత్వం, జీవిత నైపుణ్యం, వంటి వాటిపై అవగాహన కలిగించి బాల్యవివాహాలను జరగకుండా చూడాలని అన్నారు. బాల్య వివాహం అరికట్టేందుకు గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం చంద్రశేఖర్, పీహెచ్సీ వైద్యుడు డాక్టర్ నవీన్, ఏఎన్ఎంలు,మహిళా సంరక్షణ కార్యదర్శులు అంగన్వాడీ, టీచర్లు ఆశలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య నాయకుడి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణానికి చెందిన వాణిజ్య విభాగం తోపాటు ఆర్యవైశ్య జిల్లా కమిటీలో అవకాశం కల్పించడంపై కొప్పరపు రవిప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలో ఏర్పాటుచేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కన్యకా పరమేశ్వరి అమ్మ వారి సేవకు తమ జీవితం అంకితం చేయడం జరిగిందని అన్నారు. అమ్మవారి శాలలో జరిగిన మండల, జిల్లా, ఆర్యవైశ్య నూతన కమిటీలో కార్యదర్శిగా ఎంపిక కావడంపై జిల్లా ఆర్యవైశ్య నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఆర్యవైశ్య సంఘాన్ని అభివృద్ధి చేసే దిశగా ముందుకెళ్తూ అమ్మవారి సేవలో ఉంటూ అన్ని విధాలుగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని వివరించారు. జిల్లా ఆర్యవైశ్య కమిటీలో ఎంపికపై ఆత్మకూరు మండల పట్టణం అందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధి హామీ పథకంపై సమీక్ష

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకం పై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎం అండ్ డీ డ్వామా భాస్కర్ నాయుడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం వేతన దారులకు పోస్ట్ ఆఫీస్ లో ప్రధానమంత్రి సురక్ష బీమా మరియు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమ కొరకు అకౌంట్ ఓపెన్ చేయాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీలో 200తక్కువ కాకుండా ఉపాధి కార్మికులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షమున శాఖపరమైనటువంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో, మెటీలు, ఈసీ,ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సుంకులమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



విశాలాంధ్ర-ఆస్పరి: మండల పరిధి లోని చిన్న హెూతూరు గ్రామంలో బుధవారం సుంకులమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, కలశ ప్రతిష్టాపన మహెూత్సవంను అంగరంగ వైభ వంగా నిర్వహించారు. గత రెండు రోజులుగా ఎంతో భక్తి శ్రద్దలతో శ్రీమఠం జగదీశ్వరయ్య స్వామి, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా పూ జలు నిర్వహించారు. బుధవారం ఉదయం నూతన ఆల యంలో ప్రాతకాల పూజ, నూతన విగ్రహములకు అభిషేకము, అమ్మవారి ప్రాణ ప్రతిష్ఠ, గోపురం కలశ ప్రతిష్ఠ, పూర్ణాహుతి, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి మహిళలు ఒడి బియ్యం తీసుకువెళ్లి అమ్మవారికి సమర్పించారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. రాత్రి భజన కార్యక్రమాలు చేపట్టారు. వచ్చేసిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరిం చారు. సుంకు లమ్మ తల్లి కరుణ కటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆ తల్లిని వేడుకున్నానని ఎమ్మెల్యే తెలిపారు. సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు సర్పంచ్ హరికృష్ణ, ఎంపీటీసీ మౌనిక, వైసీపీ మండల కన్వీనర్ బసవరాజు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.